ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5 వరంగల్
గురువారం 15 ఆగస్టు 2024

75 అడుగుల జాతీయ జెండా

నర్సంపేటలో ఆకట్టుకున్న తిరంగా ర్యాలీ

నర్సంపేట, ఆగస్టు 14 : నర్సంపేట పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ నుంచి వరంగల్‌రోడ్ వరకు 300 మంది కార్యకర్తలతో 75 అడుగుల పొడవైన జాతీయజెండా భారీ ర్యాలీ జాతీయ సమైక్యతను పెంపొందించింది. బీజేవైఎం రాష్ట్ర, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా నర్సంపేటలో బుధవారం తిరంగా యాత్ర నిర్వహించారు.

మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరసీతారాంనాయక్, బీజేపీ జిల్లా నాయకుడు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో జాతీయభావం పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, దేశాన్ని ఏకం చేయడానికి సర్దార్ వల్లబాయ్‌పటేల్ చేసిన కృషిని వారు గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరుజాతీయజెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కం భంపాటి పుల్లారావు, నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ అన్నారు.


నర్సంపేటలో జాతీయజెండాతో ర్యాలీ


మధ్యకోటలో వేడుకలకు సిద్ధం చేస్తున్న మైదానం



- 'కోట'లో స్వాతంత్ర్య వేడుకలు
- జెండా ఆవిష్కరించనున్న ఇన్‌చార్జి మంత్రి 'పొంగులేటి'
- కోట పరిసరాల్లో భారీ బందోబస్తు

జెండా పండుగకు రెడీ

ఖిలావరంగల్, ఆగస్టు 14: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఖిలావరంగల్ మధ్యకోటలోని ఖుష్‌మహల్ గ్రౌండ్‌ముస్తాబైంది. గురువారం జరుగనున్న వేడుకలను వైభవంగా ని ర్వహించేందుకు కలెక్టర్ సత్యశారద, అధికారులు నాలుగు రోజుల నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రౌండ్‌ను చదును చేసి,గుంతలలో మొరం పోసి, చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రౌండ్‌లో జాతీ య జెండా గద్దె, స్టేజీ, ప్రజాప్రతినిధులు, కలెక్టర్, నాయకులు కూర్చేందుకు కుర్చీలు, చుట్టూ బారికేడ్లు, ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేసే వివిధ స్టాల్స్ పోలీస్ పెరేడ్ కోసం గ్రౌండ్, కార్పెట్స్, వర్షానికి తడవకుండా పాలిథిన్ టెంట్లు వేశారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లు చేశారు. ఖిలావరంగల్‌కు వచ్చే రోడ్లను మరమ్మతు చేసి, రోడ్ల కిరువైపులా విద్యుత్‌దీపాలను ఏర్పాటు చేశారు. కోటకు వచ్చే తూర్పు, పడమరకోట, చింతల్ ప్రధాన ప్రాంతాలతోపాటు, చెమన్ వద్ద జంక్షన్‌లోని అమరవీరుల స్తూపం, తెలంగాణ త ల్లి విగ్రహాలకు సీరియల్ బల్బ్‌ను ఏర్పాటు చేశారు.


ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ [redacted]రావు

జెండా ఆవిష్కరించనున్న మంత్రి 'పొంగులేటి'

ముఖ్యఅతిథి రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి, వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. అనంతరం విజేతలు, ఉత్తములకు సత్కారాలు, మెమోంటోలు అందించనున్నారు. మంత్రి రాకకోసం వాకింగ్‌గ్రౌండ్‌లో హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. మంత్రి ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. 9.10గంటలకు పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. 9.15 గంటలకు ప్రసంగం, 9.25 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 9.35 గంటలకు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, 9.40 గంటలకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేసి, ఉదయం 9.50 గంటలకు ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శిస్తారు.

తళుకులీననున్న 'కళా' వైభవం!



- పూర్తికావొస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణపనులు
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టితో వేగంగా పనులు
- తాజాగా రూ.45కోట్ల విడుదల.. మొత్తం రూ.85.10కోట్ల కేటాయింపు
- సెప్టెంబరు 9న కాళోజీ జయంతి రోజున సీఎంచే ప్రారంభం?

7


మెట్ల మార్గం ఏర్పాటుపై పరిశీలిస్తున్న అధికారులు

గోవిందరాజస్వామి గుట్టపైకి

రోడ్డుమార్గంపై సర్వే

గిర్మాజీపేట, ఆగస్టు 14 : వరంగల్ గోవిందరాజస్వామి దేవాలయం గుట్టపైకి రోడ్డు మార్గం ఏర్పాటుపై రాష్ట్ర దేవాదాయశాఖ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు బుధవారం దేవాదాయశాఖ అధికారులు గుట్టపై సర్వే చేశారు. ప్రస్తుత మెట్ల మార్గం ద్వారా గుట్టపైకి చేరుకుని పరిశీలించారు. బస్‌స్టేషన్ వైపు నుంచి గుట్టపైకి రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే బాగుంటుందని బృందం ప్రాథమికంగా నిర్ణయించింది. ఆ మేరకు ప్రణాళిక రూపొందించి మంత్రి సురేఖకు అందచేయనున్నట్లు తెలిసింది. అలాగే గుట్టపై భక్తులకు వసతులు కల్పించి, పర్యాటకులను సైతం ఆకర్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని భావించారు. గుట్టను అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ అనిల్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్‌లు సర్వే బృందానికి వివరించారు. వచ్చేనెల 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం తదితర అభివృద్ధి పనులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో శ్రీగోవిందరాజస్వామి దేవాలయం అభివృద్ధి, రోడ్డు మార్గం తదితర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేసేందుకు మంత్రి సురేఖ ఆలోచనల్లో భాగంగా బృందం గుట్టను పరిశీలించింది. కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు, వరంగల్ ఎన్ఐటి ట్రాన్స్‌పోర్టు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ శంకర్, దేవాదాయశాఖ వరంగల్ ఏఈ దుర్గాప్రసాద్, దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి రత్నాకర్ రెడ్డి, కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్‌ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, లక్ష్మణస్వామి, ప్రసాద స్వామి, మురళీస్వామి, అరుణ్‌స్వామి, వెంకటేశ్వర స్వామి, కృష్ణస్వామి, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్
నిర్వాహకుడి అరెస్టు

వరంగల్ క్రైం, ఆగస్టు 14: ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుడు మాడిశెట్టి ప్రసాద్‌ను టాస్క్‌ఫోర్స్, కేయూ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో పట్టుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్‌లో నివాసం ఉంటున్న ప్రసాద్ మహారాష్ట్రకు చెందిన సునిల్‌తో కలిసి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని అతడి బ్యాంక్‌లో ఉన్న రూ.32లక్షల డిపాజిట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, బెట్టింగ్ పెట్టడం వలన ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని అమాయకులను మోసం చేస్తూ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండేవాడు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, కేయూ పోలీసులు దాడులు చేసి నిర్వాహకుడిని అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ పవన్‌కుమార్ ధ్రువీకరించారు.

సబ్‌స్టేషన్‌లల్లో మానవరహిత సేవలు ప్రారంభం : సీఎండీ

హనుమకొండ టౌన్, ఆగస్టు 14: ఎన్పీడీసీఎల్ పరిధిలోని నక్కలగుట్ట, ఏజే మిల్స్ సబ్‌స్టేషన్‌లల్లో సాంకేతికతను ఉపయోగించుకొని మానవరహిత సేవలను ప్రారంభించినట్లు ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌కు సంబంధించిన ప్రతీ సమాచారం కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న స్కాడా సెంటర్‌కు వస్తుందని, సెంటర్‌లో ఉన్న టెక్నికల్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. ట్రిప్పింగ్ జరిగిన వెంటనే అలారం మోగుతుందని, వెంటనే టీమ్ సభ్యులు అప్రమత్తమై పవర్ ఆన్ అవుతుందన్నారు. రియల్ టైమ్ మానిటరింగ్ ద్వారా ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. లోపాలు ఉన్నప్పటికీ సరిదిద్దుకునే సౌకర్యం ఈ టెక్నాలజీలో ఉందన్నారు. బ్రేక్‌డౌన్ అయిన వెంటనే స్కాడా సెంటర్ నుంచి సంబంధిత ఏఈకు సమాచారం వెళ్తుందని, తద్వారా ఏఈ సిబ్బందితో వెళ్లి వెంటనే పునరుద్ధరణ పనులు చేయడం ద్వారా సమయం ఆదాతోపాటు వినియోగదారులకు యుద్ధప్రతిపాదికన సేవలను అందించడానికి వీలవుతుందన్నారు. సెప్టెంబర్ 30 వరకు హనుమకొండ, వరంగల్‌లో కలిపి 20 సబ్‌స్టేషన్‌లను మానవరహిత సబ్‌స్టేషన్‌లుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మారుతున్నకాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకొని అంతరాయాలను కనిష్ఠ స్థాయికి తీసుకొచ్చి మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని సీఎండీ పేర్కొన్నారు.

తళుకులీననున్న 'కళా'వైభవం

- పూర్తికావొస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణపనులు
- సెప్టెంబరు 9న కాళోజీ జయంతి రోజున సీఎంచే ప్రారంభం?



ఆడిటోరియం లోపల పనులు జరుగుతున్న దృశ్యం



కళాక్షేత్రానికి రంగులు వేస్తున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన కాళోజీ కళాక్షేత్రం పదేళ్లు గడిచినా అసంపూర్తి పనులకే కళాక్షేత్రం పరిమితమైంది. ఇటీవల వరంగల్ పర్యటన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కళాక్షేత్రం పనులపై దృష్టిసారించారు. కాళోజీ జయంతిలోగా పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశాలతో అధికారులు కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై వేగం పెంచారు. సెప్టెంబరు 9న సీఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

పదేళ్లుగా మొండి గోడలకే పరిమితం

కాళోజీ స్మారకార్థం గత ప్రభుత్వం 2014 సెప్టెంబరు 9వ తేదీన హనుమకొండలోని హయగ్రీవచారి గ్రౌండ్‌లో కాళోజీ కళాక్షేత్రానికి అట్టహాసంగా శంకుస్థాపన చేసింది. కుర్చీ వేసుకుని కూర్చుని ఏడాదిలోగా పనులను పూర్తి చేస్తానని అప్పట్లో కేసీఆర్ ప్రకటించారు. ప్రముఖ ఆర్కిటెక్ట్ హఫీజ్‌తో కళాక్షేత్రం ప్లాన్ తయారు చేశారు. తొలుత రూ.50కోట్ల అంచనాతో కాళోజీ కళాక్షేత్రానికి నిధులు మంజూరుచేశారు. నాలుగు అంతస్థులుగా (జీ ప్లస్ 4) భవనాలు నిర్మాణం చేయాలని నిర్ణయించారు. వీటిని మూడు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తొలి దశలో సూపర్‌స్ట్రక్చర్ నిర్మాణం, రెండోదశలో ఇంటీరియల్, మెకానికల్, ఎలక్ట్రికల్ పనులను, మూడో దశలో ల్యాండ్ స్కేపింగ్, పాథ్ వే, పార్కింగ్ తదితర పనులు చేపట్టాలని నిర్ణయించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం, రిహార్సల్ రూమ్, గ్రీన్‌రూమ్, లాబీ, అలాగే మొదటి అంతస్థులో ఆర్టియం, ప్రీ ఫంక్షన్ ఏరియా, ఆఫీసు గదులు, ఫుడ్‌కౌంటర్, స్టోర్ రూమ్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేస్తూ డీపీఆర్ తయారు చేశారు. అలాగే రెండో అంతస్తులో గ్రంథాలయం, ఆఫీసు, స్టోర్స్, లాబీ, వాష్‌రూమ్‌లు, మూడు, నాలుగో అంతస్తుల్లో ప్రీ ఫంక్షన్ లాబీ, బాల్కనీ, టెర్రస్, క్యాట్‌వాక్ లాబీ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేశారు. అయితే రెండేళ్లుగా నిధుల విషయంలో ప్రభుత్వం నాన్చుతూ వచ్చింది. కరోనాతో కాళోజీ కళాక్షేత్రం పనులు నిలిచిపోయాయి. ఆ తరువాత నిర్మాణ వ్యయం రూ.50కోట్ల నుంచి రూ.85.10కోట్లకు పెరిగింది. అయితే గత ప్రభుత్వం రూ.40.10కోట్ల నిధులు మాత్రమే విడుదల చేయటంతో కళాక్షేత్రం పనులు నత్తనడకన సాగాయి.

సీఎం ఆదేశాలతో..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో కేవలం 60శాతం పనులు కూడా పూర్తి కాలేదు. బిల్లులు కూడా బకాయిలు ఉండటంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు రాలేదు. పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని కొత్త ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయి. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి కాళోజీ కళాక్షేత్రంపై దృష్టి పెట్టారు. జూన్ 29వ తేదీన వరంగల్‌లో పర్యటించిన సీఎం కళాక్షేత్రంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిధుల కొరతపై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కళాక్షేత్రం పూర్తి చేయడానికి మరో రూ.45కోట్ల నిధులు అవసరమని వారు సీఎంకు వివరించారు. పూర్తి వివరాలతో డీపీఆర్ తయారు చేసి పంపించాలని సీఎం అధికారులను ఆదేశించారు. కాళోజీ కళాక్షేత్రానికి కావాల్సిన నిధులపై కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా) అధికారుల నుంచి ప్రతిపాదనలు రావటంతో మంగళవారం రాత్రి కాళోజీ కళాక్షేత్రానికి రూ.45కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటికే రూ.40.10కోట్లు ఖర్చు చేయగా, తాజాగా ప్రభుత్వం రూ.45కోట్లు మంజూరు చేయటంతో మొత్తం రూ.85.10కోట్లతో కాళోజీ కళాక్షేత్రం వరంగల్ నగరంలో ఏర్పడనుంది. నిధులు కూడా రావటంతో కాళోజీ కళాక్షేత్రం పనులు వేగంగా జరుగుతున్నాయి.

జయంతి లోగా..

ఈ నెల 20వ తేదీలోగా పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేకంగా కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఈ నెల 20వ తేదీ వరకు పనులు పూర్తిచేసి, ఈ నెలఖారులోగా కళాక్షేత్రంలో కవులు, కళాకారులతో ట్రయల్ నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నారు. సెప్టెంబరు 9వ తేదీన కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తానికి ధిక్కార స్వరం కాళోజీ పేరుమీద నిర్మిస్తున్న కళాక్షేత్రంతో ఓరుగల్లుకు కళావైభవం రానుందని కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

కళా కార్యక్రమాలకే..



హైదరాబాద్ రవీంద్రభారతి తరహాలోనే రూపుదిద్దుకుంటున్న కాళోజీ కళాక్షేత్రం కళా, సాహిత్య, ఆర్ట్ గ్యాలరీలకు ఉపయోగం కానుంది. కవి సమ్మేళనం, కళలు, సాహితీ చర్చలు లాంటి వాటికి వేదిక కానుంది. అయితే ప్రయివేటు కార్యక్రమాలకు కళాక్షేత్రానికి అద్దె ఇస్తున్నారనే వార్తలను కళా, సాహితీవేత్తలు వ్యతిరేకిస్తున్నారు. వివాహ, శుభకార్యాలయాల కు కళాక్షేత్రాన్ని అద్దెకు ఇస్తే దాని ప్రాశస్త్యం, ఉద్దేశం పక్క దారి పడుతుందని అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కళా, సాహితీ కార్యక్రమాలకు తప్ప వేరే ప్రయివేటు కార్యక్రమాలకు ఇవ్వకూడదని చెబుతున్నారు.

సీఎం చేతుల మీదుగా కళాక్షేత్రం ప్రారంభం

ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కుడా చైర్మన్, వరంగల్



కాళోజీ నారాయణరావు స్మారకార్థం నిర్మిస్తున్న కళాక్షేత్రం ప్రారంభానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తాం. గత ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేయటంలో విఫలమైంది. ఇటీవల వరంగల్ పర్యటనకు వచ్చిన సీఎం దృష్టికి కళాక్షేత్రం పరిస్థితిని తీసుకెళ్లగా, వెంటనే రూ.45కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈనెలఖారులోగా కళాక్షేత్రం పూర్తి చేసి, సెప్టెంబరు 9న ప్రారంభిస్తాం.

గడువులోపు పనులు పూర్తి చేయాలి

హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య



కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ప్రావీణ్య

బాలసముద్రం, ఆగస్టు 14: హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత అధికారులతో కలిసి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అవసరమైన మేరకు కూలీల సంఖ్యను పెంచి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను కలెక్టర్ ప్రావీణ్య కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఇంటర్ ఆర్జేడీ రాధాబాయికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఐఈవో గోపాల్ తదితరులు

విధుల్లో చేరిన ఇంటర్ ఆర్జేడీ జయప్రదబాయి

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 14: ఇంటర్మీడియెట్ వరంగల్ ఆర్జేడీగా జయప్రదబాయి బుధవారం విధుల్లో చేరారు. గతంలో హైదరాబాద్‌కు తరలించిన ఆర్జేడీ కార్యాలయాన్ని వరంగల్‌లో తిరిగి ప్రారంభించాలని ఇంటర్ విద్యాశాఖ కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేయడంతో హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరిన ఆర్జేడీ జయప్రదబాయి.. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్జేడీ కార్యాలయ ఏర్పాటును పరిశీలించారు. తరలింపునకు ముందు ఆర్జేడీ కార్యాలయంలో పనిచేసిన సిబ్బంది వెంటనే రిపోర్టు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమకొండ డీఐఈవో ఎ.గోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్ర, అధ్యాపకులు ఆర్జేడీ జయప్రదబాయికి శుభాకాంక్షలు తెలిపారు.

వినియోగదారుల జాతీయ సదస్సుకు సాంబరాజు చక్రపాణి

హనుమకొండ, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): గుజరాత్‌లోని అంబాజీలో జరిగే వినియోగదారుల జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ చీఫ్ సెక్రెటరీ నిధి ఖరే, వివిధ కేంద్ర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొంటున్నారు. వినియోగదారుల మండలి జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ అనంత్ శర్మ, అధ్యక్షుడు అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి రూట్ మ్యాప్‌ను విడుదల చేస్తారని చక్రపాణి తెలిపారు.

కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై విచారణ

- పదవి, అసోసియేట్ ప్రొఫెసర్ హోదాపై ఫిర్యాదులు
- ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణకు విచారణ బాధ్యతలు

కేయూ క్యాంపస్, ఆగస్టు 14: కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి నియామకం, అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతిపై రగడ రేగుతోంది. ఈ మేరకు జూలై 29, 30 తేదీల్లో హనుమకొండకు చెందిన కేఎస్ రెడ్డితో పాటు వరంగల్ దేశాయిపేట రోడ్డు ప్రాంతానికి చెందిన బి.ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి చేసిన వేర్వేరు ఫిర్యాదులు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. కేయూ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న మల్లారెడ్డి నియామకం, అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతిపై విచారణకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీచేశారు. ఈ పరిణామాలు వర్సిటీలో బుధవారం వెలుగులోకి రావడంతో కలకలంగా మారింది.

అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి

ప్రొఫెసర్ మల్లారెడ్డి వర్సిటీలోని గణిత విభాగంలో నేరుగా 2007లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. అయితే నిబంధనల మేరకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా అర్హతలు లేవని ఫిర్యాదుదారులు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. తగిన అర్హతలు లేకున్నా.. అప్పటి వర్సిటీ ఉన్నతాధికారులు నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదురాలు పేర్కొన్నారు. మల్లారెడ్డి నియామకం చట్టవిరుద్ధమని, వర్సిటీ నుంచి ఆయనను తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా నియమితులైన మల్లారెడ్డి వర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. యూజీసీ నిబంధనల మేరకు నేరుగా అసోసియేట్ ప్రొఫెసర్ అయ్యేందుకు ఐదేళ్ల బోధన అనుభవంతో ఇతర అర్హతలు మల్లారెడ్డికి లేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రొఫెసర్ మల్లారెడ్డికి 2002- 2006 వరకు 4 ఏళ్ల 1 నెల మాత్రమే అనుభవం ఉందని, అందులోనూ ఇండస్ట్రీ అనుభవం టీచింగ్ కిందకు రాదని ఫిర్యాదులో వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా నియమితులైన మల్లారెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

విచారణకు ఆదేశాలు

హనుమకొండకు చెందిన కేఎస్‌రెడ్డి, వరంగల్‌కు చెందిన బి. ప్రవీణ్ కుమార్‌ల ఫిర్యాదు మేరకు రాష్ట్ర విద్యాశాఖ సెక్రటరీ రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి నివేదిక అందచేయాలని కేయూ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్, ఐఏఎస్ అధికారి వాకాటి కరుణను ఆదేశించారు. అయితే తనపై వచ్చిన ఫిర్యాదు విషయాన్ని రిజిస్ట్రార్ మల్లారెడ్డి ప్రస్తావిస్తూ... తనకు అమెరికన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో రెండేళ్ల ఇండస్ట్రియల్ అనుభవంతోపాటు మరో ఒకటిన్నరేళ్లపాటు హైదరాబాద్ ఉస్మానియా వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బోధన అనుభవం ఉందని తెలిపారు. ఇండస్ట్రియల్ అనుభవంతో పాటుపాటు బోధనానుభవం ఆధారంగా తనకు పదోన్నతి లభించిందని వివరించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు.





ఆందోళనలో మాట్లాడుతున్న ప్రదీప్‌రావు

'ప్రభుత్వాలను బర్తరఫ్ చేయాలి'

మిల్స్‌కాలనీ, ఆగస్టు 14: ప్రజలకు ప్రాణాలు పోస్తున్న వైద్యులకు రక్షణకల్పించలేని ప్రభుత్వాలను బర్తరఫ్ చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు డిమాండ్ చేశారు. ఇటీవల కలకత్తాలో జరిగిన మెడికో హత్యను నిరసిస్తూ బుధవారం ఎంజీఎం ఆస్పత్రిలో మెడికోలు నిర్వహిస్తున్న ఆందోళనకు ప్రదీప్‌రావు సంఘీభావం ప్రకటించారు. మెడికోల ఆందోళన పాల్గొని మాట్లాడుతూ... మెడికో హత్యకు కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు

బంగ్లాదేశ్‌లో హిందువులపై
దాడులు అమానుషం

హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన

వరంగల్ చౌరస్తా, ఆగస్టు14: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, అకృత్యాలు అమానుషమని, వాటిని నిరసిస్తూ హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఆందోళనలో వివిధ హిందూధార్మిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, దేవాలయాల ప్రతినిధులు, హిందూ జాగరణ సమితి నాయకులు, వివిధ వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బంగ్లాలో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ న్యాయ స్థానాలపై, అంతర్జాతీయ మానవహక్కుల సంఘాలపై ఒత్తిడి తెచ్చి, హిందువులపై అగడాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, భద్రకాళి సేవా సమితి ఐతా గోపీనాథ్, గందె గోవింద రాజులు, తొనుపునూరి అశోక్, కాశేశ్వరం సుమన్ శర్మ, పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో చైన్‌స్నాచర్



నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కరీమాబాద్, ఆగస్టు 14: చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడిని బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లా చల్లగరిగెకు చెందిన రౌతు భూపాల్ తన జువాలజీ పరీక్షల నిమిత్తం పెరుకవాడలో ఉంటున్న స్నేహితుడు కార్తీక్ ఇంట్లో ఉంటున్నాడు. ఈనెల 12న రాత్రి ఫోన్ మాట్లాడేందుకు భూపాల్ బయటికి వచ్చాడు. అదే సమయంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఉబైద్‌ఉల్లా ఖాన్ తన ద్విచక్రవాహనంపై వచ్చి నడుచుకుంటూ వెళ్తున్న భూపాల్ మెడలోని ఆరు గ్రాములు బంగారు చైన్‌ను అపహరించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు చేశాడు. బుడిదగడ్డ ప్రాంతంలో వాహనాల తనిఖీ చేస్తుండగా ఉబైద్ ఉల్లా ఖాన్ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా చోరీ విషయం వెల్లడించాడు. నిందిడుడి ద్విచక్రవాహనాన్ని, రూ.35వేల విలువైన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

ఉత్తమ ఉద్యోగులు వీరే

జిల్లాలో 129 మంది ఎంపిక

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 14: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు పంద్రాగస్టును పురస్కరించుకొని ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. ఖిలావరంగల్‌లోని ఖుష్‌మహల్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నారు. వివిధ శాఖ ల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల వివరాలు.

- డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్: సౌజన్య(డీటీడీవో), వాసంతి (డీఈవో)
- కలెక్టరేట్ సిబ్బంది: కె.సూర్యమిత్ర-సీనియర్ అసిస్టెంట్, అనిల్ -జూనియర్ అసిస్టెంట్, ప్రదీప్ -ఆఫీస్ సబార్డినేట్
- ఆర్డీవో వరంగల్: ఎండి.రియాజుద్దీన్ -తహసీల్దార్, ఎస్.నూతన్ ప్రసాద్ -సీనియర్ అసిస్టెంట్, ఎన్.ఆనంద్ కుమార్ -ఏఆర్ఐ.
- ఆర్డీవో నర్సంపేట: పీఎస్.ఫణికుమార్ -తహసీల్దార్, చెన్నారావుపేట, ఎ.రాజేశ్వర్‌రావు నాయబ్ -తహసీల్దార్ నర్సంపేట, కె.పవన్ కుమార్ -ఎంపీఎస్ఓ దుగ్గొండి, కె.శోభ -జూనియర్ అసిస్టెంట్ చెన్నారావుపేట.
- సర్వే ల్యాండ్: వి.సందీప్ కుమార్ -సర్వేయర్
- సివిల్ సప్లయ్: ఎస్.కిరణ్ కుమార్-డీటీ
- పోలీస్ కమిషనరేట్: బి.నందిరాం నాయక్ -ఏసీపీ వరంగల్, వి.కిరణ్ కుమార్- ఏసీపీ నర్సంపేట, పి.సత్యనారాయణ- ఏసీపీ ట్రాఫిక్ వరంగల్, ఎస్.శ్రీనివాస్ -ఆర్ఐ ఆపరేషన్స్, బి.రాజగోపాల్ -సీఐ దుగ్గొండి, పి.రమేశ్ -సీఐ ఏనుమాముల, పి.శ్రీకాంత్ -ఎస్ఐ ఏనుమాముల, సీహెచ్.రఘుపతి -ఎస్ఐ ఖానాపూర్, ఎస్.రాజు -సీఐ టాస్క్‌ఫోర్స్, బి.వెంకన్న -ఎస్ఐ ఇంతేజార్‌గంజ్, వి.యాదగిరి -ఏఎస్ఐ ఇంతేజార్‌గంజ్, ఎం.లక్ష్మీనారాయణ -ఏఎస్ఐ పర్వతగిరి, ఎస్.స్వర్ణలత- డబ్ల్యూహెచ్‌సీ టాస్క్‌ఫోర్స్, కె.భాస్కర్ -హెచ్‌సీ షీటీమ్, పి.పీటర్ -హెచ్‌సీ వర్ధన్నపేట, అబ్దుల్‌ఖాన్ -పీసీ టాస్క్‌ఫోర్స్, బి.సుమన్ -పీసీ రాయపర్తి, ఇ.మహేందర్ -పీసీ ఏనుమాముల, కె.మనోహర్-పీసీ గీసుగొండ, వి.రాఘవులు -హెచ్‌సీ నర్సంపేట, ఎ.క్రిష్ణ -పీసీ నర్సంపేట, జి.చంద్రశేఖర్ -పీసీ ఏనుమాముల, జి.విజేందర్ -హెచ్‌సీ ఈస్ట్‌జోన్ ఆఫీస్, కె.విజేందర్ -పీసీ ఈస్ట్ జోన్ ఆఫీస్, ఎ.శ్రీనివాస్- హెచ్‌సీ పీఎఫ్ యూనిట్, బి.రమేశ్- పీసీ పీఎఫ్ యూనిట్, టి.సురేందర్ -పీసీ చెన్నారావుపేట, వి.రాజు -పీసీ, ఎంఏ.మని డబ్ల్యూఏఎస్ఐ, డి.అజయ్ -పీసీ మట్టెవాడ ట్రాఫిక్, సిహెచ్.సుధాకర్, కె.ఓదెలు, వి.వేణు, సీహెచ్ భాస్కర్, సీహెచ్.పూలమ్మ హెచ్‌జీ ఆఫీస్.
- రీజినల్ ఇంటెలిజెన్స్ : పి.నర్సయ్య, పి.మధుసూదన్, ఎ.సురేశ్ హెడ్ కానిస్టేబుల్స్.
- 4వ బెటాలియన్ మామునూరు: వి.పురుషోత్తం రెడ్డి, కె.మనోజ్ కుమార్, బి.లక్ష్మీనారాయణ, ఎ.రవి, బి.శ్రీనివాస్, ఎం.నిర్మల, అజ్మీరా, కె.నాగరాజు.
- పోలీస్ ట్రేనింగ్ కాలేజ్ మామునూరు: ఎస్.దీపక్ ఎస్ఐ, ఎ.విమల్ కుమార్ -జూనియర్ అసిస్టెంట్, ఇ.లింగప్రసాద్, బి.అశోక్, ఎల్.ప్రసాద్ -పీసీ.
- జి.విజయవాణి డిప్యూటీ సూపరింటెండెంట్, పి.గోపిరెడ్డి జైలర్, సిహెచ్.రవి, బి.రంగన్న వార్డర్‌లు.
- ఎక్సైజ్: వై.జ్యోతి -ఎస్ఐ
- సెంట్రల్ జైల్: ఎం.చంద్రమౌళి -హెడ్ వార్డర్
- ఫైర్ డిపార్ట్‌మెంట్: బి.రవీందర్ -ఫైర్‌మెన్
- జీడబ్ల్యూఎంసీ: కె.రాజయ్య -సూపరింటెండెంట్ ఇంజనీర్, పి.అవినాష్ -టీపీఎస్, పి.అశోక్ -జూనియర్ అసిస్టెంట్.
- మునిసిపాలిటీ: కె.శ్రీదేవి -వార్డ్ ఆఫీసర్(వర్ధన్నపేట) బి.మొగిలి,పీహెచ్ వర్కర్(నర్సంపేట)
- జడ్పీ: ఎ.శ్రీనివాసరావు -ఎంపీడీవో, నర్సంపేట. ఎండిషాజహాన్ -సీనియర్ అసిస్టెంట్ గీసుగొండ.
- డీపీవో: పి.శ్రీధర్ -పంచాయతీ సెక్రటరీ, ఎం.కొమురయ్య -మండల పంచాయతీ ఆఫీసర్ సంగెం.
- డీఆర్‌డీఏ : బి.లక్ష్మీ -ఏపీవో, జి.సురేశ్ -సీఏటీ, ఎస్.అరుణ -ఓఎస్ సెర్ప్, పి.రాజు -సీఓ, ఎన్.జానకి -ఎఫ్ఏ, సి.సుజాత -సీసీ, యూ.భాగ్యలక్ష్మీ మదర్ థెరిస్సా మండల సమాఖ్య నల్లబెల్లి.
- డీఎంహెచ్ఓ: ఇ.అనిల్ కుమార్ డిప్యూటీ డీఈఎంవో, సుజాత -ఎంపీహెచ్ఏ
- 108: ఎస్.మధు -పైలట్
- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్: ఎస్.అనూష -అసిస్టెంట్ ఇంజనీర్
- ఆర్అండ్‌బీ: శ్రీకాంత్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
- హార్టికల్చర్: ఆర్.శ్రీకాంత్ బాబు సూపరింటెండెంట్
- జిల్లా కోఆపరేటివ్ : వి.జ్యోతి -సీనియర్ ఇన్‌స్పెక్టర్
- మార్కెటింగ్ ఆఫీస్: పి.శ్రీనివాసరావు -జూనియర్ మార్కెట్ సూపర్ వైజర్
- సివిల్ సప్లయిస్ కార్పొరేషన్: బి.దయాకర్
- ట్రెజరీ: పి.శ్రీజన్య -అకౌంటెంట్
- ఎస్సీ కార్పొరేషన్: ఎం.శంకర్ డ్రైవర్
- యూత్ అండ్ స్పోర్ట్స్: జే.లింగమూర్తి జూడో కోచ్
- అగ్రికల్చర్ యూనివర్సిటీ: డి.అశ్విని సైంటిస్ట్
- ఫిషరీస్: ఎ.విల్సన్ ఫీల్డ్‌మెన్
- ఇండస్ట్రీస్ సెంటర్: జి.శ్రీలక్ష్మీ సీనియర్ అసిస్టెంట్
- అగ్రికల్చర్: ఎ.నాగరాజు, ఎంఏఓ నెక్కొండ, వసంత ఏఈవో నెక్కొండ, జయశీల్ టైపిస్ట్ వరంగల్.
- డీఐఈవో: సీహెచ్.రమణకార్-జూనియర్ లెక్చరర్
- డీఈవో ఎండి.హాస్సేన్: కృషి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ జే.సాయి కిరణ్- సైంటిస్ట్
- అనిమల్ హజ్బెండరీ: డాక్టర్ ఎం.రాజేందర్, వెటర్నరీ -అసిస్టెంట్ సర్జన్
- ఎస్సీ డెవలప్‌మెంట్: ఎస్.సతీష్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్
- బీసీ డెవలప్‌మెంట్: ఆర్.రాకేశ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, రవీందర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
- మెప్మా: ఎండి.ఖలీద్ అలీ, కమ్యూనిటీ ఆర్గనైజర్
- ఇరిగేషన్: సీహెచ్.సునీత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
- ఎవి.రాంప్రసాద్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
- ఎల్‌డీఎం: బి.రవి, బి.స్వాతి, రమేశ్‌రెడ్డి, సమీర్ రంజన సాహూ.
- సీపీవో: కె.ఉష
- అగ్రికల్చర్ కాలేజ్: డాక్టర్ జి.సంతోష్ కుమార్
- ఎన్‌పీడీసీఎల్: ఎ.మధుకర్, సిహెచ్.రాజేందర్
- ఈఈ ఎంటీ: సీహెచ్.నరేశ్
- డిగ్రీ కాలేజ్ అటనామస్ నర్సంపేట: పి.వరప్రసాద్, ఆఫీస్ సబార్డినేట్
- ట్రైబల్ వెల్ఫేర్: శ్రీనివాసస్వామి
- సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఏఎంసీ ఇ.మురళీ యాదవ్
- హాండ్లూమ్స్ : వి.పద్మజ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సంధ్యారాణి

క్రీడలతో మానసిక ప్రశాంతత

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ స్పోర్ట్స్, ఆగస్టు 14: క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ జిల్లా క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ ఓసిటీ క్రీడా మైదానంలో ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడలతో ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గడమేకాక, ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చన్నారు.

వరంగల్ డీవైఎస్‌వో టీవీఎల్ సత్యవాణి మాట్లాడుతూ.. జిల్లాలోని కలెక్టర్ ఆఫీస్, రెవెన్యూ, డీఆర్‌డీవో, మత్స్యశాఖ, ఇరిగేషన్, ఎడ్యుకేషన్, మెప్మా, శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లాస్థాయిలో ఒక్కరోజు పోటీలను నిర్వహించామన్నారు. పురుషులకు కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 400మీటర్ల స్పీడ్‌వాక్, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో, మహిళలకు త్రోబాల్, 100మీటర్ల స్పీడ్‌వాక్, టగ్ ఆఫ్ వార్, రోలింగ్ పిన్ త్రో (అప్పడాల కర్ర) క్రీడల్లో పోటీలు నిర్వహించగా జిల్లావ్యాప్తంగా 100మంది ఉద్యోగులు పాల్గొన్నారన్నారు. విజేతలకు గురువారం ఖిలావరంగల్ కుష్‌మహల్‌లో నిర్వహించనున్న స్వాతంత్ర్య వేడుకల్లో బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్ఏ కోచ్‌లు సుమన్, జె.లింగమూర్తి, కుమారస్వామి, సిబ్బంది బి.మౌనిక, సి.రాజేందర్, హైమద్ పాల్గొన్నారు.

మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ఏనుమాముల మార్కెట్ సందర్శన

వరంగల్ వ్యవసాయం, ఆగస్టు 14: ఏనుమాముల మార్కెట్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ సంచాలకులు ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఉదయ్‌కుమార్ మార్కెట్‌ను సందర్శించారు. మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలెపాక నిర్మల ఆహ్వానించారు. హనుమకొండ, వరంగల్ డీఎంవోలు, మార్కెట్ కార్యదర్శితో కలిసి ఉదయ్‌కుమార్ పసుపు, పల్లి యార్డులను సందర్శించారు. క్రయవిక్రయాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారు పండించిన పంటలు, పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి పలికిన ధర అడిగి తెలుసుకున్నారు. ఈ నామ్ ద్వారా జరిగే క్రయవిక్రయాలను పరిశీలించారు. అనంతరం మిర్చి, కాటన్ యార్డులను సందర్శించారు. కోల్డ్ స్టోరేజీలలోని వసతులు, వాటిల్లో ఉన్న సరుకు నిల్వలపై ఆరాతీశారు. వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, దడువాయి యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఎంవోలు అనురాధ, సురేఖ, చాంబర్ ప్రతినిధులు వేదప్రకాష్, అల్లె సంపత్, చింతపల్లి వీరారావు, రాజేష్ డి కరానీ, గ్రేడ్ 2 కార్యదర్శులు రామోజు రాము, అజిత్‌రావు, ఏఎస్ రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

కరీమాబాద్, ఆగస్టు 14: ఆర్థిక ఇబ్బందులతో హమాలీ బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం పర్వతగిరి మండలం జమాల్‌పురానికి చెందిన దుబ్బ మాధవులు (36) గ్రామంలో కౌలుకు వ్యవసాయం చేసేవాడు. పంట సరిగా రాకపోవడంతో అప్పులపాలయ్యాడు. రెండేళ్ల క్రితం భార్య, ఇద్దరు కూతుర్లతో బతుకుదెరు వు కోసం నగరానికి వచ్చి కరీమాబాద్, జన్మభూమి జంక్షన్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. మాధువులు హమాలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. జీతం సరిపోత, అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో బుధవారం ఇం ట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. మృతుడి తల్లి దుబ్బ యాకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వాహనదారులకు జరిమానా

మట్టెవాడ, ఆగస్టు 14: మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 35 మంది వా హనదారులకు బుధవారం వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ 35 మంది వాహనదారులకు రూ. 47400 జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన నలుగురు వాహ నదారులకు రూ. 5000 జరిమాన విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

పారిశుధ్య సిబ్బందిపై కమిషనర్ గరంగరం

పనితీరు మారకుంటే సస్పెండ్ చేస్తానని వార్నింగ్

వరంగల్ కార్పొరేషన్, ఆగస్టు 14: గ్రేటర్ వరంగల్ శానిటేషన్ విభాగం సిబ్బందిపై బుధవారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఫైర్ అయ్యారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో పారిశుధ్య పనులు పర్యవేక్షిందుకు కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమిషనర్ తన కారులో వస్తుండగా రోడ్లపై అక్కడక్కడా చెత్త కుప్పలు కనిపించాయి. కొన్నిచోట్ల డ్రైనేజీల నుంచి తీసి రోడ్డు పక్కన వేసిన సిల్ట్ కనిపించింది. దీంతో అసంతృప్తికి లోనైన కమిషనర్.. కార్యాలయానికి చేరుకుని అత్యవసర మీటింగ్ పెట్టారు. ఇందులో సీఎంహెచ్‌వోతోపాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఒక్క చోట చేర్చి కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో ఎక్కడా శుభ్రత లేద ని, శానిటేషన్ విభాగం పనితీరు బాగా లేదని, అధికారులు నిర్లక్ష్యం వల్లనే కార్మికులు పనిచేయకుండా ఉంటున్నారని మండిపడ్డారు. నిర్లక్ష్యంచేస్తే ఏ స్థాయి వారినైనా సస్పెండ్ చేస్తానని హెచ్చరించినట్లు తెలిసింది. చెత్త తరలింపు సమ యంలో స్వచ్ఛఆటోలపై ప్లాస్టిక్ కవర్లు తప్పకుండా కప్పి తీసుకెళ్లాలన్నారు. వాహనాలకు ఇకపై జీపీఎస్ పరిశీలించిన తర్వాతనే జీతాలు విడుదల చేస్తానని చెప్పారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ల రోజువారి జాబ్‌చార్ట్ ప్రకటించాలని, సిబ్బంది తీరుపై సీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.కమిషనర్ మాటలకు ఓ అధికారి కన్నీరు పెడుతూ వాపోయాడు. సమావేశంలో సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్లు భాస్కర్, నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



శానిటేషన్ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్

గుడిసెవాసులకు ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలి

గిర్మాజీపేట, ఆగస్టు 14 : పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రకారం ఇండ్లు నిర్మించాలని ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ అండర్‌బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో నల్లెల రాజేందర్ అధ్యక్షతన జరిగిన పార్టీ వరంగల్ నగర కమిటీ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పేదలు పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఏళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గుడిసెవాసులలో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. వరంగల్ మహానగరం సమస్యలపై పార్టీ బృందం వారం రోజులపాటు నగరంలో పర్యటించి ప్రజా సమస్యలను గుర్తించి ఈనెల 20 నుంచి 22 వరకు అధికారులకు వినతులు ఇవ్వాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నాయకులు నగేష్, మాలి ప్రభాకర్, మల్లికార్జున్, నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం



స్థలాల పంపిణీలో పాల్గొన్న కొండా మురళీధర్‌రావు

కరీమాబాద్, ఆగస్టు 14: సొంత స్థలం ఉండి అర్హులైన గౌడ కులస్థులకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు రావు హామీ ఇచ్చారు. బుధవారం ఉర్సు ఎల్లమ్మ తాటివ నం వద్ద ఉర్సు, కరీమాబాద్, గౌడ కులస్థుల 102 చీరుక దారుల గౌడలకు లాటరీ ద్వారా స్థలాల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. గౌడ కుల సంఘం చైర్మన్ మండ వెంకన్న ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో కొండా లాట రీ ద్వారా ఒక్కొక్కరికి 80గజాల స్థలాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నవీన్‌రాజ్, మాజీ కార్పొరేటర్లు బత్తిని వసుంధర, నాగపూరి శోభ, వెంకటేశ్వర్లు, బత్తిని హరిప్రసాద్, అఖిల్, రాజు, భిక్షపతి, బలరాం, గడిశాల వెంకన్న, నాగపూరి రాజు పాల్గొన్నారు.

పోచమ్మకు కుమ్మరుల తొలిబోనం



రంగశాయిపేటలో బోనాలతో బయలు దేరుతున్న మహిళలు



కుమ్మరివాడలో పోచమ్మ బోనాలతో బయలుదేరిన కుమ్మరులు

కరీమాబాద్, ఆగస్టు 14: అండర్ రైల్వేగేటు ప్రాంతంలోని 40వ డివిజన్ ఉర్సు కుమ్మరివాడలో బుధవారం పోచమ్మతల్లికి తమ కుల ఆచారం ప్రకారం కుమ్మరులు తొలిబోనాన్ని ఘనంగా సమర్పించారు. గ్రామదేవతల పూజారులుగా వ్యవహరించే కుమ్మరులు (శాలివాహనులు) పోచమ్మ తల్లికి తొలిబోనం సమర్పించడం ఆనవాయితీ. పసుపు, కుంకుమ, ఒడి బియ్యం, నిమ్మకాయలు, వేపకొమ్మలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, పట్టు వస్త్రాలు సమర్పించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఉర్సు కుమ్మరివాడలో సందడి వాతావరణం నెలకొంది. చిన్న, పెద్ద అంతా కలిసి సాయంత్రం వేళ డప్పు చప్పుళ్ల మధ్య, శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాలతో కదిలారు.

- శంభునిపేట: రంగశాయిపేట శాలివాహన (కుమ్మరుల) కులస్తుల ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ దేవతకు తొలిబోనాన్ని సమర్పించారు. ఉదయం నుంచి మహిళలు భక్తి, శ్రద్ధలతో బోనాలతో డప్పు చప్పుళ్లతో పోచమ్మ ఆలయానికి చేరుకుని మొక్కులు సమర్పించారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఖిలావరంగల్ సీపీసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్‌లు హాజరై పోచమ్మతల్లిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.







స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు సహకారం

నర్సంపేట,ఆగస్టు 14 : స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవాకార్య క్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో బుధవారం చైర్మెన్ శ్రీనివాస్‌ను స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు శాలువాతో సన్మానించి బొకేను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, బెజ్జంకి ప్రభాకర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సంగెం, ఆగస్టు 14: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని పోచమ్మతండాలో జరిగింది. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన గుగులోత్ నర్సింహ(73) నిత్యం తాగి వస్తుండడంతో ఈనెల 12న రాత్రి అతని భార్య లక్ష్మి మందలించింది. క్షణికావేశంలో పురుగుల మందు తాగి కిందపడిపోయాడు. కుటుంబసభ్యులు ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు యాకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ సత్యశారద



హాజరు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

వర్ధన్నపేట, ఆగస్టు 14: రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేసి భోజన శాంపిళ్లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఉద్యోగులు, వైద్యులు ఆస్పత్రికి వచ్చిన రోగుల అవసరాల మేరకు పనిచేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించినా శాఖాపరమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న సంధ్యారాణి

గీసుగొండ, ఆగస్టు 14: గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండి ఉపకేంద్రాల ద్వారా ఫీవర్ సర్వేల రిపోర్టును ఎప్పటికపుడు జిల్లా వైద్యాధికారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వైద్యాధికారి దేవేందర్, సీహెచ్‌ఎవో మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హత లేని మెడికల్‌షాపులపై చర్యలు

డిప్యూటీ డీఎంహెచ్‌వో

నల్లబెల్లి, ఆగస్టు 14: మండలంలోని అర్హత లేని మెడికల్ షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు మెడికల్ షాపులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మెడికల్ షాపుల్లో మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మెడికల్ సర్టిఫికెట్ బినామీ పేర్లతో ఉండి, మెడికల్ షాపులను నడిపిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు. మెడికల్ షాపులో బిల్లులు ఇవ్వకుండా మందులను ఇష్టనుసారంగా ఎక్కువ రేట్లతో ప్రజలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ రవీందర్‌నాయక్, కిషన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

గీసుగొండ, ఆగస్టు 14: విద్యార్థుల ఆరోగ్యంపై ఏఎన్‌ఎంలు హాస్టల్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు అన్నారు. వంచనగిరిలోని మోడల్‌స్కూల్, కస్తూర్బా బాలిక విద్యాలయాలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థుల వివరాలను, రికార్డులను పరిశీలించారు. కాగా ఆర్‌బీఎస్‌కే వైద్యబృందం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించి తగిన పోషక పదార్థాలను అందించాలని భోజనంలోని ఆకుకూరలు ఉండేటట్లు చూసుకోవాలని వార్డెన్‌లకు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో హిమబిందు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్‌లు శ్రీనివాస్, గోవర్ధనాదేవి, పరిమళ, జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు సౌమ్య, మాధవి పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



నర్సంపేట మండలం ముత్తోజిపేటలో బోనాలతో వెళ్తున్న మహిళలు, గ్రామస్థులు

నర్సంపేట టౌన్, ఆగస్టు 14 : నర్సంపేట పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ప్రజలు పోచమ్మ బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని మహిళలు తమ తమ ఇళ్లను బోనాలతో డప్పు, చప్పుళ్లతో ఉత్సాహంగా ఆయా గ్రామాల్లోని పోచమ్మ దేవాలయాలకు తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ముత్తోజిపేటలోని దేవాలయంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్‌రావు, పడిదం నవీన్, గజ్జి రాజు, బండారి చందర్, కాంపెల్లి విజేందర్‌రెడ్డి, పాలాయి రవి, కీసరి శ్రీనివాస్, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

● వర్ధన్నపేట రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా పోచమ్మ బోనాల పండుగను నిర్వహించారు. శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల పండుగను ప్రజలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇల్లందలో పలువురు కుల పెద్దలు పోచమ్మకు బలి ఇచ్చేందుకు గొర్రెలను గ్రామపంచాయతీ కార్యాలయం నుండి తీసుకెళ్లారు. స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ విజయ్‌సాగర్ పూజా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించారు.

● ఖానాపురం: మండలం వ్యాప్తంగా గ్రామాల్లో పోచమ్మబోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మరావుపేట, మంగళవారిపేట, బుధరావుపేట, రాగంపేట, మనుబోతులగడ్డతో పాటు పలు గ్రామాల్లో భక్తులు బోనాలతో తరలివెళ్లి పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి, పంట సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని పోచమ్మతల్లిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు.

● దుగ్గొండి: మండలంలోని తిమ్మంపేట, వెంకటాపురం, నాచినపల్లి, గిర్నిబావి గ్రామాలలో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆనావాయితిగా వస్తోన్న ఆచారం ప్రకారం పోచమ్మ దేవతకు చీరలు సమర్పించి గొర్రెలను, కోళ్లను బలిఇచ్చారు. కొన్ని గ్రామాలలో శివసత్తుల పూనకాలతో బయలు దేరి మొక్కులు సమర్పించారు.

● రాయపర్తి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొండూరులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు.

● సంగెం: మండలంలోని గవిచర్లలో ఘనంగా పోచమ్మ బోనాల జరుపున్నారు. ప్రతీ ఇంటి నుంచి మహిళలు బోనాలను డప్పు చప్పుళ్లతో శివసత్తులతో కలిసి తరలివెళ్లారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి

గీసుగొండ, ఆగస్టు 14: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ధర్మారం జెడ్పీ పాఠశాల పూర్వవిద్యార్థి అయిన ప్రొఫెసర్ డాక్టర్ గాదె దయాకర్ సొంత ఖర్చులతో అందించిన ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. అల్యూమ్ని కమిటీ పాఠశాలకు మైక్ సెట్‌ను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా పాఠశాలల్లో వసతులను ఏర్పాటు చేసిందన్నారు. ధర్మారం పాఠశాల కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా ఉందన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సాంబయ్య, అల్యూమినీ కమిటీ అధ్యక్షుడు రిటైర్డ్ ప్రొఫెసర్ గాదె దయాకర్, ఉపాధ్యక్షుడు గట్టికొప్పుల రాంబాబు, కోశాధికారి ముత్తిలింగం, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, నాయకులు దూపాకి సంతోష్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గోదాసి చిన్న, రాజయ్య పాల్గొన్నారు.

దుకాణదారులకు నోటీసులు

దుగ్గొండి, ఆగస్టు14: మండలంలోని వరంగల్, నర్సంపేటకు వెళ్లే ప్రధాన రహదారి 100 ఫీట్ల వెడల్పు ఉండాలనే నిబంధన ప్రకారం కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో 100 ఫీట్లు రోడ్డు వెడల్పు మార్కింగ్ ఇచ్చి షాపు యజమానులకు నోటీసులు ఇచ్చారు. రోడ్డు మధ్య నుంచి ఇరు ప్రక్కల 50 ఫీట్లు, ఉండే విధంగా కొలిచి సంబంధిత షాపుల యజమానులకు తెలియజేసినట్లు ఎంపీడీవో వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మోడెం శ్రీధర్‌గౌడ్, కార్యదర్శి నునే వేనుప్రసాద్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

నర్సంపేట, ఆగస్టు 14: ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఈనెల 22న జరిగే ర్యాలీ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను పట్టణంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజ్‌రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు కెటాయించి ఇంటినిర్మాణానికి రూ. 10లక్షల వంతున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోడురైతులకు పట్టాలు, ఆటోకార్మికులకు ఏడాదికి రూ. 12వేల చొప్పున ఆర్థికసహాయం అందించాలని ఆయన కోరారు. ఈనెల 22న ఇందిరాపార్కువద్ద జరిగే ర్యాలీ, ధర్నాను విజయంవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శిరిమోజుబద్రాచారి, రాజేందర్, అడ్డూరి మనోహరచారి, రవి, కుమార్, జవహర్‌లాల్, గాదె రాజు, పుట్టరాజేందర్ పాల్గొన్నారు.

మా సంతకాలను ఫోర్జరీ చేశారు

విచారణ అధికారికి బాధిత రైతు తిరుపతిరెడ్డి ఫిర్యాదు

నల్లబెల్లి, ఆగస్టు 14 : తమ సంతకాలను ఫోర్జరీ చేసి పంట రుణాలను తీసుకున్న నల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈవో నాగెల్లి మొగిలిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు చిట్యాల తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం విచారణ అధికారి కీరునాయక్‌కు బాధిత రైతు చిట్యాల తిరుపతిరెడ్డి ఫిర్యాదు చేశాడు.

ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తాను, తన భార్య కవిత పీఏసీఎస్‌లో ఎటువంటి పంట రుణం తీసుకోలేదన్నారు. కానీ పీఏసీఎస్‌లో తనపేరుపైన సొసైటీలో రూ 2 లక్షల 20 వేల అప్పు తీసుకున్నట్టు రికార్డులో నమోదయిందన్నారు. అలాగే తన భార్య కవిత పేరుపైన సొసైటీలో రూ 1 లక్ష 97 వేల పంట రుణం పొందినట్లు రికార్డులో నమోదైందని తెలిపారు. ఇలా భార్య భర్తల సంతకాలను ఫోర్జరీ చేసి భూమి వివరాలు తెలుసుకుని పంట రుణం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని సీఈవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సీఈవో నాగెల్లి మొగిలిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మున్నూరు కాపులు ఐక్యతగా ఉండాలి

వర్ధన్నపేట రూరల్, ఆగస్టు 14 : మున్నూరు కాపులు ఐక్యతగా ఉండాలని వర్ధన్నపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. బుధవారం మండలంలోని ల్యాబర్తిలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 21 వరకు గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాపులకు సముచిత స్థానం కల్పించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు.

ఎన్‌వైకే జిల్లా సలహామండలి సభ్యుడిగా శ్రావణ్‌చారి

పర్వతగిరి, ఆగస్టు 14: నెహ్రూ యువకేంద్రం జిల్లా సలహామండలి సభ్యుడిగా మండలంలోని చింతనెక్కొండకు చెందిన తౌడోజు శ్రావణ్‌చారి నియమితులయ్యారు. తనకు ఈ అవకాశం కల్పించిన కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉండే జిల్లా సలహా మండలిలో తనకు అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువజన సంఘాలను బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులు వీరే

జిల్లాలో 129 మంది ఎంపిక

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 14: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు పంద్రాగస్టును పురస్కరించుకొని ప్రశంసా పత్రాలను అందజేయనున్నారు. ఖిలావరంగల్‌లోని ఖుష్‌మహల్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నారు. వివిధ శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగుల వివరాలు.

- డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్: సౌజన్య(డీటీడీవో), వాసంతి (డీఈవో)
- కలెక్టరేట్ సిబ్బంది: కె.సూర్యమిత్ర-సీనియర్ అసిస్టెంట్, అనిల్ -జూనియర్ అసిస్టెంట్, ప్రదీప్ -ఆఫీస్ సబార్డినేట్
- ఆర్డీవో వరంగల్: ఎండి.రియాజుద్దిన్- తహసీల్దార్, ఎస్.నూతన్ ప్రసాద్ -సీనియర్‌అసిస్టెంట్, ఎస్.ఆనంద్ కుమార్ -ఏఆర్ఐ.
- ఆర్డీవో నర్సంపేట: పీఎస్.ఫణికుమార్ -తహసీల్దార్, చెన్నారావుపేట, ఎ.రాజేశ్వర్‌రావు నాయబ్ -త హసీల్దార్ నర్సంపేట, కె.పవన్ కుమార్ -ఎంపీ ఎస్ఓ దుగ్గొండి, కె.శోభ -జూనియర్ అసిస్టెంట్ చెన్నారావుపేట.
- సర్వే ల్యాండ్: వి.సందీప్ కుమార్ -సర్వేయర్
- సివిల్ సప్లయ్: ఎన్.కిరణ్ కుమార్-డీటీ
- పోలీస్ కమిషనరేట్: బి.నందిరాం నాయక్ -ఏసీపీ వరంగల్, వి.కిరణ్ కుమార్- ఏసీపీ నర్సంపేట, పి.సత్యనారాయణ- ఏసీపీ ట్రాఫిక్ వరంగల్, ఎస్. శ్రీనివాస్ -ఆర్ఐ ఆపరేషన్స్, బి.రాజగోపాల్ -సీఐ దుగ్గొండి, పి.రమేశ్ -సీఐ ఏనుమాముల, పి.శ్రీకాంత్ -ఎస్ఐ ఏనుమాముల, సీహెచ్.రఘుపతి -ఎస్ఐ ఖానాపూర్, ఎస్.రాజు -సీఐ టాస్క్‌ఫోర్స్, బి.వెంకన్న -ఎస్ఐ ఇంతేజార్‌గంజ్, వి.యాదగిరి -ఏఎస్ ఐ ఇంతేజార్‌గంజ్, ఎం.లక్ష్మీనారాయణ -ఏఎస్ఐ పర్వతగిరి, ఎన్.స్వర్ణలత- డబ్ల్యూహెచ్‌సీ టాస్క్‌ఫోర్స్, కె.భాస్కర్ -హెచ్‌సీ షీటీమ్, పి.పీటర్ -హెచ్‌సీ వర్ధన్నపేట, అబ్దుల్ ఖాన్ -పీసీ టాస్క్‌ఫోర్స్, బి.సుమన్ -పీసీ రాయపర్తి, ఇ.మహేందర్ -పీసీ ఏనుమాముల, కె.మనోహర్-పీసీ గీసుగొండ, వి.రాఘవులు -హెచ్‌సీ నర్సంపేట, ఎ.క్రిష్ణ -పీసీ నర్సంపేట, జి.చంద్రశేఖర్ -పీసీ ఏనుమాముల, జి.విజేందర్ -హెచ్‌సీ ఈస్ట్‌జోన్ ఆఫీస్, కె.విజేందర్ -పీసీ ఈస్ట్ జోన్ ఆఫీస్, ఎ.శ్రీనివాస్- హెచ్‌సీ పీఎఫ్ యూనిట్, బి.రమేశ్- పీసీ పీఎఫ్ యూనిట్, టి.సురేందర్ -పీసీ చెన్నారావుపేట, వి.రాజు -పీసీ, ఎంఏ.మని డబ్ల్యూఏఎస్ఐ, డి.అజయ్ -పీసీ మట్టెవాడ ట్రాఫిక్, సిహెచ్.సుధాకర్, కె.ఓదెలు, వి.వేణు,సీహెచ్ భాస్కర్, సీహెచ్.పూలమ్మ హెచ్‌జీ ఆఫీస్.
- రీజినల్ ఇంటెలిజెన్స్ : పి.నర్సయ్య పి.మధుసూదన్, ఎ.సురేశ్ హెడ్ కానిస్టేబుల్స్
- 4వ బెటాలియన్ మామునూరు: వి.పురుషోత్తం రెడ్డి, కె.మనోజ్ కుమార్, బి.లక్ష్మీనారాయణ, ఎ.రవి, బి.శ్రీనివాస్, ఎం.నిర్మల, అజ్మీరా, కె.నాగరాజు.
- పోలీస్ ట్రేనింగ్ కాలేజ్ మామునూరు: ఎస్.దీపక్ ఎస్ఐ, ఎ.విమల్ కుమార్ -జూనియర్ అసిస్టెంట్, ఇ.లింగప్రసాద్, బి.అశోక్, ఎల్.ప్రసాద్ -పీసీ.
- జి.విజయవాణి డిప్యూటీ సూపరింటెండెంట్, పి.గోపిరెడ్డి జైలర్, సిహెచ్.రవి, బి.రంగన్న వార్డర్‌లు.
- ఎక్సైజ్: వై.జ్యోతి -ఎస్ఐ
- సెంట్రల్ జైల్: ఎం.చంద్రమౌళి -హెడ్ వార్డర్
- ఫైర్ డిపార్ట్‌మెంట్: బి.రవీందర్ -ఫైర్‌మెన్
- జీడబ్ల్యూఎంసీ: కె.రాజయ్య -సూపరింటెండెంట్ ఇంజనీర్, పి.అవినాష్ -టీపీఎస్, పి.అశోక్ -జూనియర్ అసిస్టెంట్.
- మునిసిపాలిటీ: కె.శ్రీదేవి -వార్డ్ ఆఫీసర్(వర్ధన్న పేట) బి.మొగిలి,పీహెచ్ వర్కర్(నర్సంపేట)
- జడ్పీ: ఎ.శ్రీనివాసరావు -ఎంపీడీవో, నర్సంపేట. ఎండి షాజహాన్ -సీనియర్ అసిస్టెంట్ గీసుగొండ.
- డీపీవో: పి.శ్రీధర్ -పంచాయతీ సెక్రటరీ, ఎం.కొమురయ్య -మండల పంచాయతీ ఆఫీసర్ సంగెం.
- డీఆర్‌డీఏ : బి.లక్ష్మి -ఏపీవో, జి.సురేశ్ -సీఏటీ, ఎస్.అరుణ -ఓఎస్ సెర్ప్, పి.రాజు -సీఓ, ఎన్.జానకి -ఎఫ్ఏ, సి.సుజాత -సీసీ, యా.భాగ్యలక్ష్మి మదర్ థెరిస్సా మండల సమాఖ్య నల్లబెల్లి.
- డీఎంహెచ్ఓ: ఇ.అనిల్ కుమార్ డిప్యూటీ డీఈఎంవో, సుజాత -ఎంపీహెచ్ఏ
- 108: ఎస్.మధు -పైలట్
- ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పంచాయతీరాజ్: ఎస్.అనూష -అసిస్టెంట్ ఇంజనీర్
- ఆర్అండ్‌బీ: శ్రీకాంత్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్
- హర్టికల్చర్: ఆర్.శ్రీకాంత్ బాబు సూపరింటెండెంట్
- జిల్లా కోఆపరేటివ్ : వి.జ్యోతి -సీనియర్ ఇన్‌స్పెక్టర్
- మార్కెటింగ్ ఆఫీస్: పి.శ్రీనివాసరావు -జూనియర్ మార్కెట్ సూపర్ వైజర్
- సివిల్ సప్లయీస్ కార్పొరేషన్: బి.దయాకర్
- ట్రెజరీ: పి.శ్రీజన్య -అకౌంటెంట్
- ఎస్సీ కార్పొరేషన్: ఎం.శంకర్ డ్రైవర్
- యూత్ అండ్ స్పోర్ట్స్: జే.లింగమూర్తి జూడో కోచ్
- అగ్రికల్చర్ యూనివర్సిటీ: డి.అశ్విని సైంటిస్ట్
- ఫిషరీస్: ఎ.విల్సన్ ఫీల్డ్‌మెన్
- ఇండస్ట్రీస్ సెంటర్: జి.శ్రీలక్ష్మీ సీనియర్ అసిస్టెంట్
- అగ్రికల్చర్: ఎ.నాగరాజు, ఎంఏఓ నెక్కొండ, వసంత ఏఈవో నెక్కొండ, జయశీల్ టైపిస్ట్ వరంగల్.
- డీఐఈవో: సీహెచ్.రమణకార్-జూనియర్ లెక్చరర్
- డీఈవో ఎండి.హుస్సేన్: కృషి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ జే.సాయి కిరణ్- సైంటిస్ట్
- అనిమల్ హజ్బెండరీ: డాక్టర్ ఎం.రాజేందర్, వెటర్నరీ -అసిస్టెంట్ సర్జన్
- ఎస్సీ డెవలప్‌మెంట్: ఎస్.సతీష్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్
- బీసీ డెవలప్‌మెంట్: ఆర్.రాకేశ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, రవీందర్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్
- మెప్మా: ఎండి.ఖలీద్ అలీ, కమ్యూనిటీ ఆర్గనైజర్
- ఇరిగేషన్: సీహెచ్.సునీత, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్
- ఎవి.రాంప్రసాద్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్
- ఎల్‌డీఎం: బి.రవి, బి.స్వాతి, రమేశ్‌రెడ్డి, సమీర్ రంజన సాహూ.
- సీపీవో: కె.ఉష
- అగ్రికల్చర్ కాలేజ్: డాక్టర్ జి.సంతోష్ కుమార్
- ఎన్‌పీడీసీఎల్: ఎ.మధుకర్, సిహెచ్.రాజేందర్
- ఈఈ ఎంబీ: సీహెచ్.నరేశ్
- డిగ్రీ కాలేజ్ అటనామస్ నర్సంపేట: పి.వరప్రసాద్, ఆఫీస్ సబార్డినేట్
- ట్రైబల్ వెల్ఫేర్: శ్రీనివాసస్వామి
- సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఏఎంసీ ఇ.మురళీ యాదవ్
- హాండ్లూమ్స్ : వి.పద్మజ



జీపీ కార్మికుల జనజాగరణ

నెక్కొండ, ఆగస్టు 14 : భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అవుతున్నా జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని జీపీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బుధవారం రాత్రి నెక్కొండ జీపీ కార్యాలయం అవరణలో కార్మికులు జనజాగరణ కార్యక్రమాన్ని చేపట్టారు. జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్యాలయం అవరణలో అరుబయట నిద్రించారు. కార్యక్రమంలో మండలం జీపీ కార్మికుల సంఘం అధ్యక్షుడు వీరస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

వివేకానుందుడిపై చిన్నచూపు



జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహం వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు

వర్ధన్నపేట రూరల్/వర్ధన్నపేట, ఆగస్టు 14: పైన కనిపిస్తున్న చిత్రం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మునిసిపాలిటీ పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహం. వర్ధన్నపేట పట్టణం ప్రారంభం కాగానే హైవే పై వివేకానుందుడే స్వాగతం పలికే విధంగా ఈ విగ్రహన్ని ఏర్పాటు చేశారు. కానీ స్వామికి కూడా కష్టాలు తప్పడం లేదు. ఎంతో ఆర్బాటంగా, అట్టహాసంగా ఇటీవల ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కానీ ఈ తాత్వికుడిని మాత్రం మరిచింది. వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసేందుకు ఎక్కే మెట్లు, గద్దె చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచిఎంతో అధ్వానంగా కనిపిస్తోంది. నేడు దేశ స్వాతంత్ర్య దినోత్సవం. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడవబోతోంది. ఇటువంటి సమయంలో మన దేశ చరిత్రను, మన దేశ యువత పటిష్ఠతను ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు స్వామి వివేకానందుడి విగ్రహం చుట్టూ ఇలా పిచ్చి మొక్కలు పెరిగి పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. పంద్రాగస్టుకు మునిసిపాలిటీ అధికారులు ఎన్ని ఏర్పాట్లు చేసినా, ఇటువంటి మహనీయులను విస్మరించడం పట్ల పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునిసిపల్ కమిషన్ జోనా రోజు నగరం నుంచి వర్ధన్నపేటకు ఇదే మార్గం గుండా వస్తుంటారు. అయినా ఆయనకు ఇది కనిపించడం లేదా అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.